


**ఈనెల 30న హుజూర్‌నగర్‌లో సిపిఐ సూర్యాపేట జిల్లా జనరల్‌బాడీ సమావేశం**


# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం
### నల్లగొండ సూర్యాపేట యాదాద్రి

శనివారం | 25 అక్టోబరు , 2025 | పేజీలు : 06


# రైతులు అధైర్యపడొద్దు

### గింజ వదలకుండా ధాన్యం కొనుగోలు చేస్తాం
### కలెక్టర్ హనుమంతరావు

**ప్రజాపక్షం/భువనగిరి రూరల్/వలిగొండ :** రైతుల పండించిన ధాన్యాన్ని ఏ యొక్క గింజ కూడా వదలకుండా ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. శుక్రవారం భువనగిరి మండలం నందనం గ్రామంలో ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ హనుమంతరావు ఆకస్మిక తనిఖీ చేశారు. ఇప్పటి వరకు ఎన్ని ధాన్యం కుప్పలు వచ్చాయని అడిగి తెలుసు కున్నారు. కొనుగోలు కేంద్రలోని రైతులతో కలెక్టర్ మాట్లడుతూ ధాన్యం ఏమైనా తడిసినవా అని అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం తరఫు నుండి టార్పలిన్ ఇవ్వడం జరిగింది కదా, ధాన్యం టార్పాలిన్‌పై పోసిఆరబెట్టాలన్నారు. అప్పుడు ఎంత వర్షం వచ్చినా ధాన్యం తడవదు అన్నారు. ఇంకో రెండు, మూడు రోజులు వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున రైతులు ధాన్యం విషయంలో జాగ్రత్త వహించాలన్నారు. రైతులు ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, కొనుగోలు కేంద్రాలకి వచ్చిన ధాన్యాన్ని తేమ శాతం వచ్చిన వెంటనే కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు. తేమ శాతం వచ్చిన ధాన్యం కుప్పలను ఎప్పటికపుడు తూకం వేసి లారీలో లోడ్ చేసి సంబంధిత



మిల్లులకు పంపించాలి అన్నారు. ఎటువంటి అలసత్వం వహించరాదన్నారు. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం నిల్వలు ఉండటానికి వీలు లేదని అన్నారు. ఎప్పుడు వచ్చిన ధాన్యాన్ని అప్పుడే పంపాలన్నారు. రైతులు టార్పలిన్ కవర్లను అందుబాటులో ఉంచుకోవాలన్నారు. వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో రైతులు ఇప్పుడే పంట కోతలు చేపట్ట వద్దన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు పాల్గొన్నారు.

# ఈ రెండు,మూడు రోజులు రైతులు వరి కోతలు అపాలి

### ధాన్యం తడవకుండా కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు, రైతులు అప్రమత్తంగా ఉండాలి : కలెక్టర్



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** రానున్న రెండు రోజులు వర్షాలు కురిసే అవకాశం ఉందన్న వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ధాన్యం తడవకుండా కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు, రైతులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి కోరారు. ధాన్యం సేకరణపై శుక్రవారం ఆమె రెవెన్యూ ,పౌరసఫరాలు, వ్యవసాయ, సంబంధిత శాఖల అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు.ధాన్యం కొనుగోలులో పూర్తిగా నిబంధనలను పాటించాలని, సరైన తేమ శాతం నాణ్యత ప్రమాణాలతో ఉన్న ధాన్యాన్ని మాత్రమే కొనుగోలు చేసి మిల్లులకు పంపించాలన్నారు. వర్షాలు,కొనుగోలు కేంద్రాలలో స్థలాభావాన్ని దృష్టిలో ఉంచుకొని కొనుగోలు కేంద్రాలకు వచ్చే ధాన్యాన్ని రెగ్యులేట్ చేయాలన్నారు. ధాన్యం తడవకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రైతులకు సూచన చేయాలన్నారు. ప్రత్యేకించి ఈ రెండు, మూడు రోజులు రైతులు వరి కోతలు లేకుండా అవగాహన కల్పించాలని, కోసిన తర్వాత ధాన్యం సులభంగా తడిసిపోయేందుకు అవకాశం ఉందని ,అలా కాకుండ పంట మీద ఉన్నప్పుడు ఎలాంటి నష్టం కలగదని,ఈ విషయాన్ని స్పష్టంగా తెలియజేయాలని చెప్పారు.ఈ అంశంపై డివిజన్ స్థాయిలో ఆర్‌డిఓలు సమావేశం ఏర్పాటు చేసి హార్వెస్టర్లు ,రైతులకు అవగాహన కల్పించాలన్నారు. రెవిన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్ ధాన్యం సేకరణపై కొనుగోలు కేంద్రాల నిర్వహకులు,రైతులకు పలు సూచనలు చేశారు.జిల్లా పౌర సరఫరాల అధికారి వెంకటేశం, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ గోపికృష్ణ, జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్ మాట్లాడారు.

# సాగర్‌లో వ్యక్తి అదృశ్యం



**ప్రజాపక్షం/నందికొండ:** నాగార్జునసాగర్ పైలాన్ కాలనీకి చెందిన ఆత్మకూరి రామలింగేశ్వరరావు అనే వ్యక్తి గురువారం ఉదయం హఠాత్తుగా అదృశ్యమైన ఘటన నందికొండ మున్సిపాలిటీలో చోటుచేసుకుంది వివరాల్లోకి వెళ్లితే స్థానిక ఎస్ఐ ముత్తయ్య తెలిపిన వివరాల ప్రకారం స్థానిక పైలాన్ కాలనీలో ఫ్యాన్సీ స్టోర్ నిర్వహిస్తున్న ఆత్మకూరి రామలింగేశ్వరరావు స్థానికంగా ఉన్న పుష్కర ఘాట్ శివాలయం వద్దకు వెళ్లి వస్తానని ఇంట్లో చెప్పి వెళ్లాడని అతను ఎంతకీ తిరిగి రాకపోవడంతో ఆందోళన చెందిన కుటుంబ సభ్యులు శివాలయం వద్దకు వెళ్లి చూడగా అతని ద్విచక్ర వాహ నం చెప్పులు అక్కడే ఉన్నాయని పరిసరాలు పరిశీలించి చూడగా అతను ఎక్కడా కనిపించలేదని అతను తన బంధువులు,స్నేహితుల వద్దకు వెళ్లి ఉండొచ్చు అనే కోణంలో వెతికినా ఫలితం లేదని అతని కు టుంబ సభ్యులు తెలియజేశారని అన్నా రు. భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసే ద ర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. సదరు వ్యక్తి ఎవరికైనా కనిపించినా ఈ ఫోన్ నెంబర్ కు 8712670197 సమాచారం ఇవ్వాలని ఆయన అన్నారు.

# అకాల వర్షాలతో... రైతులు ఆగం

### తడిసి ముద్దయిన వరిధాన్యం..
### కన్నీటి పర్యంతమవుతున్న రైతులు..

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :** ఆరుగాలం రైతన్నలు కష్టించి పండించిన వరి ధాన్యం ఆకాల వర్షం ఆగం చేసింది. గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షానికి నల్లగొండ మండలంలోని పలు గ్రామాలలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో వరి ధాన్యం తడిసి ముద్దయింది. కొనుగోలు కేంద్రంలో అరబోసిన ధాన్యం రాశులు రైతుల కళ్ల ముందే ఎడతెరపని వర్షం కారణంగా ధాన్యమంతా వర్షపు నీరులో కొట్టకుపోయింది. ఖాంటాలు పెట్టిన ధాన్యం బస్తాలు వరద నీటిలో తడిసి ముద్దవుతున్న ఏమి చేయలేని పరిస్థితిలో రైతులు కన్నీటి పర్యంతమైన ఘటన నల్లగొండ మండలంలోని చందనపల్లి, దండంపల్లి, చిన్న సూరారం, కాజీరామారం, కంచనపల్లి, బుద్ధారం, నర్సింగ్ బట్ల, రాములబండ, ముషం పల్లి,తో పాటు పలు గ్రామాల లో చోటు చేసుకుంది.రాత్రి నుంచి ఉదయం వరకు కురిసిన ఆకాల వర్షంతో ధాన్యం కొనుగోలు కేంద్రాలు నీటిలో మునిగిపోయాయి.ఈ ఘటనతో ధాన్యం ఆరబోసుకున్న రైతుల పరిస్థితి ఆగమ్య గోచారంగా మారింది. కొన్ని కేంద్రాలలో కాంటాలు పెట్టి లోడింగ్‌కు సిద్ధంగా ఉన్న బస్తాల ధాన్యం తడిసి ముద్దయింది. ధాన్యం బస్తాలు మిల్లర్లు క్వింటాకు 10 కిలోలు తరుగు తీయాలనడంతో కొనుగోలు కేందంలోనే ఉంచామని వరద తాకిడికి అ బస్తాలు కూడా తడిసి ముద్దయ్యాయని రైతులు కన్నీటి పర్యమంతవుతున్నారు. రైతులకు జరిగిన నష్టాన్ని సర్వే చేసి నష్టపోయిన రైతులను ప్రభుత్వం అదుకోవాలని రైతులు వేడుకుంటున్నారు.అప్పులు తీసుకోచ్చి పెట్టుబడుల పెట్టి వరి సాగు చేశామని అకాల వర్షాలు తమని అగం చేస్తున్నాయని రైతులు అవేదన వ్యక్తం చేస్తున్నారు. చేతి కొచ్చే సమయంలో ధాన్యం వరదలో కొట్టుకుపోయిందని రైతులు కన్నీటి పర్యంతమవుతున్నారు. గ్రామాలలో రైతులందరూ వరి పంట తమ ప్రధాన జీవనాదరంగా జీవిస్తుంటురని అలాంటి గ్రామ రైతులను అకాల వర్షం తీవ్ర నష్టాన్ని మిగిల్చిందని ఇప్పుడు తమకు ఏమి చేయాలో అర్థం కాని పరిస్థితి నెలకొందని తెచ్చిన అప్పులు ఏలా తీర్చాలో తెలయడం లేదని రైతులు కన్నీరు పెట్టుకుంటున్నారు.



# ధాన్యం తడిసి నష్టపోతామని రైతులు ఇబ్బంది పడొద్దు

### భువనగిరి మార్కెట్ కమిటీ చైర్మన్ రేఖ బాబురావు

**ప్రజాపక్షం/బీబీనగర్ :** మండలంలోని జంపల్లి, లక్ష్మీ దేవి, రాముగుండ్ల తండా, ఎర్రబెట్టి తండా, పెద్ద పల్లు తండా, అన్నంపట్ల, బీబీనగర్ గ్రామాల్లో గురువారం భువనగిరి మార్కెట్ కమిటీ చైర్మన్ రేఖ బాబురావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో ధాన్యం విక్రయించి మద్దతు ధర పొందాలని తెలిపారు. ధాన్యం కాట్టా వేసిన వెంటనే మిల్లులకు తరలిస్తారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా దాన్నం కొనుగోలు చేసిన వెంటనే రైతుల ఖాతాలో డబ్బులు జమ చేస్తామన్నారు. అధికారులు రైతులకు ఇబ్బంది కలగకుండా అందుబాటులో ఉండి తూకం వేయాచాలని ఆదేశించారు. వర్షాల కారణంగా ధాన్యం తడిసి నష్టపోతామని రైతులు ఇబ్బంది పడవద్దని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో డిపిఎం రవీందర్, ఏపియం మీనా, మండల సమైక్య అధ్యక్షురాలు ప్రజావాణి సిసిలు శ్రీలత, నర్మదా, ఆర్ఐ జిపిఓలు తదితరులు పాల్గొన్నారు.





## పిల్లల రక్షణ,సంరక్షణకు చైల్డ్ హెల్ప్ లైన్

**ప్రజాపక్షం/తుర్కపల్లి :** మండలంలోని ఇబ్రహీంపూర్ గ్రామంలో మహిళా శిశు సంక్షేమ శాఖ, చైల్డ్ హెల్ప్ లైన్ కేసు వర్కర్ తూటి మహిపాల్ ఆధ్వర్యంలో ఇబ్రహీంపూర్ ప్రాథమికోన్నత పాఠశాలలో శుక్రవారం చైల్డ్ హెల్ప్ లైన్ 1098 గురించి అవగాహన కల్పించారు. పిల్లలకు రక్షణ, సంరక్షణ, బాల్యవివాహాలు, వీధి బాలలు, అక్రమ దత్తత జరిగిన, ఆశ్రయం లేని పిల్లలకు ఆశ్రయం కల్పించాలన్న, చైల్డ్ హెల్ప్ లైన్ 1098కి ఫోన్ చేయాలనీ తెలిపారు.పిల్లలకు ఉన్నత చదువులు అందించాలని విద్య తోటే వారు ఉజ్వల భవిష్యత్తు పొందుతారని చైల్డ్ హెల్ప్ లైన్ 1098కి ఫోన్ చేసిన వారి సమాచారం గొప్యంగా ఉంచుతామనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రవీణ్, శ్రీవిద్య, తిరుపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రహీంకు సంతాపం

**ప్రజాపక్షం/కోదాడ** :హుజూర్‌నగర్ మండలం లింగగిరి గ్రామానికి చెందిన మాజీ కబాడీ క్రీడాకారులు ఎస్.కె రహీం శనివారం అనారోగ్యంతో మృతి చెందినాడు. రహీం మృతి పట్ల సూర్యాపేట జిల్లా కబాడీ అసోసియేషన్ కార్యదర్శి నామ నరసింహారావు, మాజీ జాతీయ కబాడీ క్రీడాకారులు మహబూబ్‌జాని మాజీ కబాడీ కీ్రడాకారలు ఎస్‌కె బాగ్దాద్, జాని, సీతయ్య, పంది తిరపతయ్యలు సంతాపం వ్యక్తం చేశారు.


## మెగా జాబ్‌మేళా కరపత్రం



**ప్రజాపక్షం / కోదాడ** :హుజూర్‌నగర్ పట్టణంలో రాష్ట్ర బారీనీటిపారుదల శాఖ మాత్యులు ఎన్. ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అధ్వర్యంలో ఈనెల 25, 26 తేదిలలో నిర్వహిస్తున్న మేగా జాబ్‌మేళను కోదాడ ప్రాంత నిరుధ్యోగ యువతి, యువకులు సద్వినియోగం చేసుకోవాలని ఎం.ఎస్ విద్యాసంస్థల చైర్మన్ పందిరి నాగిరెడ్డి అన్నారు. శుక్రవారం కోదాడ పట్టణ తేజ ఫార్మసీ కళాశాలలో మెగా జాబ్‌మేళ కరపత్ర ఆవిష్కరణలో ఆయన పాల్గొని మాట్లాడారు. పిన్సిపాల్ యాదగిరిరెడ్డి, సి.ఎస్.రావు, అధ్యపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## వివాహా వేడుకలో ఎమ్మెల్యే

**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి** : పోచంపల్లి కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పాక మల్లేష్ యాదవ్ కుమారుని వివాహంలో భువనగిరి ఎమ్మెల్యే కుంభ అనిల్ కుమార్ రెడ్డి సతీ సమేతంగా, ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డిలు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. శుక్రవారం పిఎస్ఆర్ శ్లోక కన్వెన్షన్ హాల్లో జరిగిన ఈ వివాహానికి రాజకీయాలకతీతంగా మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, ఎమ్మెల్సీ బడుగుల లింగయ్య యాదవ్, టిఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే కర్నె ప్రభాకర్ పాల్గొన్నారు.



## సిసిఐ కేంద్రాల్లో పత్తికి మద్దతు ధర



**ప్రజాపక్షం/సూర్యాపేట రూరల్** : సిసిఐ కేంద్రాల్లో పత్తికి కనీస మద్దతు ధర లభిస్తుందని వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ కొప్పుల వేణారెడ్డి అన్నారు. శుక్రవారం సూర్యాపేట మండల బాలెంల గ్రామంలోని కాటన్ మిల్లులో (సిసిఐ) పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి మాట్లాడారు. సిసిఐ కొనుగోలు కేంద్రంలో ప్రైవేట్ వ్యాపారులను ప్రోత్సహించవద్దని, బయ్యర్ మాత్రమే మద్ధతు ధర చెల్లించి కొనుగోలు చేయాలని కోరారు. రైతులు తమ పత్తిని సిసిఐ కేంద్రాలకు తెచ్చే ముందు తేమ శాతం 8 నుంచి 12 వరకు ఉండేలా చూసుకోవాలన్నారు. పత్తిని సిసిఐ కేంద్రాల్లో విక్రయించాలంటే తప్పనిసరిగా కిసాన్ యాప్ ద్వారా స్లాట్‌బుక్ చేసుకోవాలని కోరారు. సిసిఐ కేంద్రాల్లో రైతులకు సరిపడ వసతులు కల్పించాలని అధికారులను ఆదేశించారు. పత్తి కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కార్యదర్శి ముక్రం ఫసియోద్దీన్, మార్కెట్ సిబ్బంది ఖాసీం, మధు, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకోదండరామస్వామి కల్యాణమహోత్సవ పోస్టర్ ఆవిష్కరణ



**ప్రజాపక్షం/ కోదాడ:** మునగాల మండల పరిధి నరసింహాపురంలో శుక్రవారం శ్రీకోదండరామస్వామి వారి తిరు కల్యాణ మహోత్సవ పోస్టర్‌ను కమీటి సభ్యులు, గ్రామ పెద్దలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నవంబర్ 5న స్వామి వారి కల్యాణం, 6వ తేదిన తిరు కల్యాణ మహోత్సవాలను నిర్వహిస్తున్నాట్లు తెలిపారు. ఈ ఉత్సవాలకు గ్రామ ప్రజలు, పరిసర ప్రాంత ప్రజలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమీటి చైర్మన్ గుండు మధుసూదన్‌రావు, ధర్మకర్తలు కుక్కడపు రామకోటయ్య, బాణాల శ్రీనుచారి, బోమ్మ నాగేశ్వరావు, సంద్ర రోజలింగయ్య, ముండబై శేషాచార్యులు, కమీటి సభ్యులు పుల్లూరి వెంకటనారాయణ, గుండు లక్ష్మి నారాయణ, బోమ్మ పెద్ద వెంకన్న, కుక్కడపు శ్రీను, అల్లినరామయ్య, వీరబోయిన వెంకన్న, రంగా, చినన చెరుపల్లి సత్యం, బీరీ రామయ్య, ఎస్‌కె అజ్జి, సోడా రామయ్య, పిచ్చియ్య, అంజయ్య, లింగయ్య, బొబ్బయ్య, గిరిలు పాల్గొన్నారు.

## సొంత నిధులతో రోడ్డుకు మరమ్మతులు



**ప్రజాపక్షం/సంస్థాన్ నారాయణపురం** : మండల కేంద్రం నుండి మేళ్లచెరువు వరకు, అక్కడి నుండి నేళ్లాంపాడు గుట్టల పైభాగం దాటి రాచకొండ పెద్దమ్మ గుడి వరకు వెళ్లే రహదారి ఇటీవల కురిసిన వర్షాల కారణంగా తీవ్రంగా దెబ్బతిని గుంతలు ఏర్పడి వాగుల్లా మారి రోడ్డుపై నడవడమే కష్టంగా మారింది. ఈ విషయం స్థానిక రైతులు మరియు గిరిజనులు తమ వ్యవసాయ బావులకు వెళ్లడంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఈ రోడ్డు దుస్థితిని చల్లమల్ల కృష్ణారెడ్డి కి తెలియజేశారు. ఈ పరిస్థితిని గమనించిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు చలమల్ల కృష్ణారెడ్డి సొంత నిధులతో రహదారి మరమ్మత్తు పనులను గత 15 రోజులుగా జెసిబి సహాయంతో సుమారు 12 కిలోమీటర్ల మేర రోడ్డు మరమ్మత్తులు జరిపించారు. స్వయంగా రహదారిని పరిశీలించి, రైతులతో మాట్లాడారు రహదారి పునరుద్ధరణతో సంతోషం వ్యక్తం చేసిన రైతులు ఆయనకు కృతజ్ఞతలు తెలుపుతూ శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాస మల్ల యాదయ్య, చిలువేరు నరసింహ, బిట్టు సత్యనారాయణ, బైకనీ నరేందర్, అబ్బనగొని వంశీ, చిలువేరి యాదయ్య, మినుగు గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## దళితుల భూములు దళితులకు ఇవ్వాలి



**ప్రజాపక్షం/భువనగిరి రూరల్** : దళితుల భూములు దళితులకు ఇవ్వాలని దళిత సంఘాల నాయకులు అన్నారు. మోటకొండూరు మండల ఆఫీసుల భవనాల కోసం మాదిగ కులస్తులైన వంగపల్లి రామయ్య చెరుకు మొగులమ్మ, చెరుకు నవీన్ లకు చెందిన భూములను లాక్కునే ప్రయత్నం చేస్తున్నారని డిమాండ్ చేస్తూ శుక్రవారం భువనగిరిలోని ఆర్‌డిఓ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత కొంత కాలంగా కోర్టు వివాదంలో ఉన్నపటికీ వారిని మనోవేదనకు గురి చేస్తున్నారన్నారు. అధికారుల దృష్టికి పలు మార్లు తీసుకెళ్లినప్పటికీ అధికారులను తను ఎంఎల్‌ఏ ప్రోతుబలంతో ఉపయోగించి ప్రస్తుతం చెరుకు మొగులమ్మ నవీన్ లావణి పట్టుకు సంబంధించిన 1.10 ఎకరాలు గల భూమిని కురుమ కులానికి చెందిన బండి నర్సయ్య అనే వ్యక్తి తన భూమి అంటూ ఎంఆర్‌ఓ ఆఫీసులకు ఇస్తున్నారని ఆరోపించారు. ఆర్ డిఓకి, ఏడి సర్వే ద్వారా తగు న్యాయం చేయమని విన్నవించుకున్నారు. ఎంఎల్‌ఏకి ఒక కురుమ కులం మాత్రమే ఓట్లు వెయ్యలేదు బడుగు బలహీన వర్గాలు ఒక దళితునిగా భావించి మీ న్యాయకత్వన్నీ బలపరిచము దళితల భూములు దళితులకు ఇవ్వాలని దళిత సంఘాలు మాకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మైసయ్య రవీందర్, చెరుకు సునీల్ కుమార్, చెరుకు అనిల్ కుమార్, కొల్లూరి బిక్షపతి హరి బాబు, వంగపల్లి శ్రీకాంత్, కొల్లూరి శ్రీకాంత్, కొల్లోరి రాజు తదితరులు పాల్గొన్నారు.



## కొనుగోలు కేంద్రాల సద్వినియోగం

**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి;** ప్రభుత్వం ఏర్పాటు చేసిన పత్తి కొనుగోలు కేంద్రాలలో మాత్రమే పత్తిని విక్రయించి రైతులు మద్దతు ధర క్వింటాల్‌కు రూ. 8110ను పొందాలని దేవరకొండ ఎంఎల్ఏ నేనావత్ బాలునాయక్ రైతులకు సూచించారు. శుక్రవారం మండల పరిధిలోని చిన్నఅడిశర్లపల్లి గ్రామ సమీపాన శివగణేష్ కాటన్ మిల్లులో ఏర్పాటు చేసిన పత్తి కొనుగోలు కేంద్రాన్ని ఆయన మార్కెట్ కమిటి చైర్మన్ నాయిని జమునతో కలిసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఏ మాట్లాడుతూ రైతులు పత్తి అమ్మడానికి ప్రభుత్వం ఏర్పాటు చేసిన కపాస్ కిసాన్ యాప్‌లో వారు పండించిన పత్తి వివరాలను నమోదు చేసుకొని నిర్ణీత సమయానికి కొనుగోలు కేంద్రాల వద్దకు తీసుకొని వచ్చి అమ్ముకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ వైస్ చైర్మన్ తగుళ్ల సర్వయ్య, పిఏసిఎస్ చైర్మన్ డా. వేణుధర్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు నాయిని మాధవరెడ్డి, మండల అభివృద్ధి ప్రధాత దూదిపాల శ్రీధర్‌రెడ్డి, మాజీ జెడ్పిటిసి సలహాదారుడు పసునూరి యుగేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

## లక్ష్య సాధన దిశగా రాణించాలి



**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్** : లక్ష్యసాధన దిశగా వైద్య విద్యార్థులు రాణించి ఉన్నత స్థానాలకు ఎదగాలని, పవిత్రమైన వైద్యవృత్తికి, నైతికత, సేవాభావం ఎంతో ముఖ్యమని సూర్యాపేట ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్ జయలత విద్యార్థులకు ఉద్బోధించారు. శుక్రవారం సూర్యాపేట ప్రభుత్వ మెడికల్ కళాశాలలో జరిగిన వైట్‌కోర్టు సెర్మని ఉత్సవాలకు ఆమె ముఖ్య అతిధిగా విచ్చేసి ప్రసంగించారు. ఎలాంటి స్వార్థ, తరతమ బేధాలు లేకుండా వైద్యం చేయాలని సూచించారు. వైట్ కోట్ వేసుకోవడం అంటేనే స్వచ్ఛతకు, సేవా తత్పరతకు నిదర్శనమన్నారు. అనంతరం ప్రథమ సంవత్సరం 150 మంది విద్యార్థులకు వైట్‌కోట్‌లను ఆయా వైద్య విభాగాల అధిపతులు, ప్రొఫెసర్‌లు, అసిస్టెంట్ ప్రొఫెసర్‌లతో కలిసి అందించారు. విద్యార్థులచే ప్రతిజ్ఞ నిర్వహించారు. విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో డాక్టర్లు చిన్నం గీత, శ్రీకాంత్, బొల్లంపల్లి బాబురావు, జటావత్ వెంకటదుర్గా శివప్రసాద్, నిషాణం గురురాజ్ పాల్గొన్నారు.

## వర్షంతో రైతులకు కన్నీళ్ళు

**ప్రజాపక్షం/అడ్డగూడూరు** : మండలంలో శుక్రవారం ఉదయం నుండి కురిసిన వర్షానికి రైతులు కన్నీళ్లు పెట్టుకున్నారు. ఆరుగాలం పండించిన పంటలు చేతికందకుండా భారీ నష్టం వాటిల్లిందని రైతులు వాపోయారు. కోతకొచ్చిన వరి పంట నేలకు వాలిపోయింది. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో పోసిన ధాన్యం తడిసిపోయింది. పత్తి పంట ఇప్పటికే వరుస వర్షాలకు పెద్ద నష్టం వాటిల్లిందని కనీసం పత్తి పంట ఏరుకుని కనీసం ఖర్చులు ఐనా తీచ్చుకుందామంటే అదీకూడ వర్షానికి నష్టం జరిగిందని రైతులు పేర్కొన్నారు. ఇటువంటి వర్షాభావ పరిస్థితులు ఎప్పుడు లేవని రైతులు ఆందోళన చెందుతున్నారు. తడిసి ధాన్యం, పత్తి, రైతులకు కన్నీళ్ళు పెట్టిస్తోన్నాయి. పత్తి, ధాన్యం ఆరబెట్టెందుకు రైతులకు సరైన మార్కెట్ సదుపాయాలు లేనందున రైతుల ఇబ్బందులు గమనించి తేమశాతం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎత్తి వేసి కోనుగోళ్ళు చేయాలని రైతాంగం వేడుకుంటున్నారు.





## పంటపొలాలు పరిశీలన

ప్రజాపక్షం/నల్లగొండ టౌన్: 2025/26 సంవత్సరానికి గాను వర్షాకాలం పంటకు సంబంధించి పంటల విస్తీర్ణం, పంటల రకాలు, నీటి వసతి, తదితర అంశాలను అధ్యయనం చేసే నిమిత్తం జాతీయ గణాంక విభాగం ఆధ్వర్యంలో క్షేత్రస్థాయిలో అధ్యయనం చేస్తున్నట్లు జాతీయ గణాంక కార్యాలయం ( నేషనల్ స్టాటిస్టిక్ ఆఫీస్) తెలంగాణ డిప్యూటీ డైరెక్టర్ జనరల్ ఎన్. అజిత్ కుమార్ తెలిపారు.ఈ మేరకు శుక్రవారం ఆయన జిల్లా, అన్నేపర్తి గ్రామంలో సుమారు 20 సర్వే నంబర్లలో పంటపొలాలను పరిశీలించారు. ముఖ్యంగా 20 సర్వే నంబర్లలో నాలుగు విభాగాలకు సంబంధించి క్షేత్రస్థాయిలో పరిశీలిస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా వివిధ రకాల పంటలు ,నీటి వసతి ,విత్తన రకం, తదితర అంశాలను రైతుల ద్వారా అడిగి తెలుసుకున్నారు .ప్రతి సంవత్సరం ఆయా సీజన్లో జాతీయ గణాంక విభాగం ద్వారా ఇలాంటి అధ్యయనం చేయటం జరుగుతుందని ఆయన వెల్లడించారు.తహసిల్దార్ కే. పరుశురాం ,ఎంపీఎస్ఓ శేఖర్ రెడ్డి, గ్రామ పాలనాధికారి తదితరులు ఉన్నారు.

## డిసిసి పదవి గుమ్మలకే ఇవ్వాలి



ప్రజాపక్షం/నల్లగొండ(కనగల్): గత 23 సంవత్సరాలు గా కాంగ్రెస్ పార్టీ కోసం పనిచేస్తు న్న గుమ్ముల మోహన్ రెడ్డికే అని నల్లగొండ డిసిసి అధ్యక్ష పదవి ఇవ్వాలని కాంగ్రెస్ యూత్ అధ్యక్షులు కట్టెబోయిన పవన్ కళ్యాణ్, కనగల్ కెవిఆర్ సోషల్ మీడియా అధ్యక్షులు పోలే విజయ్ కుమార్,లు కోరారు. శుక్రవారం కనగల్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం గత కొన్ని సంవత్సరాలుగా క్రియాశీలకంగా పనిచేస్తున్న గుమ్ములకు డిసిసి పదవి ఇవ్వాలని కోరారు. ఆయనకు డిసిసి ఇస్తే కాంగ్రెస్ పార్టీ మరింత ముందుకు సాగుతుందని, అదేవిధంగా పార్టీ నాయకులను ఐక్యమత్యం చేసి పార్టీ బలోపేతానికి కృషి చేస్తారని అన్నారు. ఈ సమావేశంలోకాంగ్రెస్ యువజన నాయకులు పగిళ్ల జానీ, కట్ట సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## గిరికి ఆర్థిక సహాయం

ప్రజాపక్షం/మర్రిగూడ: మర్రిగూడ గ్రామానికి నిరుపేద కుటుంబానికి చెందిన ఈద గిరి తండ్రి ఇటీవల అనారోగ్యంతో మరణించటంతో తల్లి సఫాయి కార్మికురాలుగా పనిచేస్తూ కుమారున్ని చదివిస్తుంది. ఇటీవల నీట్ పరీక్షల్లో ఎంబిబిఎస్ సీటు సాధించాడు. ఈ విషయం తెలుసుకున్న ఈ ఎల్వి ఫౌండేషన్ చైర్ పర్సన్ భాస్కర్ సూచన మేరకు ఫౌండేషన్ డైరెక్టర్ అశోక్ శుక్రవారం విద్యార్థి ఈదగిరి ఇంటికి వెళ్లి 50 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. అనంతరము ఫౌండేషన్ నుండి చదువుకునేందుకు సహకరిస్తానని హామీ ఇచ్చారు. సహకరించిన మాకు ఫౌండేషన్కు కృతజ్ఞతలు తెలిపారు.



# కోటి జనాభాలో ఏడువేల మందికి పార్కిన్సన్ వ్యాధి




ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ : మానవ శరీరంలో అల్జీమర్స్ తర్వాత అత్యంత ప్రమాద కరమైన నరాల వ్యాధి పార్కిన్సన్ వ్యాధి అని ఈ వ్యాధి కోటి జనాబాలో కనీసం ఏడు వేల మందికి సోకుతున్నట్లు హైదరాబాద్ హైటెక్ సిటి యశోద హాస్పిటల్ న్యూరో స్పెషలిస్ట్ డాక్టర్ అలుగోలు రాజేష్ తెలిపారు. శుక్రవారం పట్టణంలోని మనోరమ హోటల్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పార్కిన్స్ వ్యాధి అనేది మెదడుకు సంబందించిన ప్రగతి శీల వ్యాధి అని ఈ వ్యాధి ఎక్కువగా 40 ఏండ్లు పైబడిన వాళ్లకు సోకుతుందన్నా రు. ఈ వ్యాధి సోకితే ఎక్కువగా వణుకుడు సంబవించి ఎలాంటి పని చేయని పరిస్థితి నెలకొంటుందని దీన్ని గుర్తించి ముందస్తుగానే చికిత్స చేపిస్తే మనిషి ఎక్కువ సంవత్సరాలు బతికే అవకాశం ఉంటుందని ఆయన తెలిపారు.దీనిపై అవగాహన లేకనే త్వరగా మృత్యువాత పడుతున్నారని దీనికి సంబంధించి మా హాస్పటల్లో ప్రత్యేక విభాగం పనిచేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ పదేండ్లల్లో వెయ్యి మందికి ఈ చికిత్స చేసినట్లు తెలిపారు. అయితే దీనిపై అవగాహన లేకనే చాలా మంది ప్రాణాలు కోల్పోతున్నారని మానవ శరీరంలో అల్జీమర్స్ తర్వాత అత్యంత ప్రమాద కరమైన నరాల వ్యాధి పార్కిన్సన్ వ్యాదే అన్నారు. ఇటీవల కాలంలో యువకులకు కూడా సోకుతున్నట్లు తెలిపారు. ఇది జన్యు పరిసర పరస్పర చర్య వల్ల ఏర్పడుతున్న వ్యాధిగా నమ్ముతున్నామన్నారు. ఈ వ్యాధి సోకినవాళ్ల శరీరంలో వణుకు లేదంటే శరీరం మందగించటం, కష్టంగా నడవటం, మలబద్ధకం, వాసన కోల్పోవటివాటితో గుర్తించవచ్చన్నారు. ఈ సమావేశంలో చంద్రకాంత్ రెడ్డి పాల్గొన్నారు.

## మార్చి 7 నుంచి జాతీయ స్థాయి పద్య, సాంఘిక పోటీలు



ప్రజాపక్షం/ మిర్యాలగూడ: జాతీయ స్థాయి పద్య, సాంఘిక నాటిక పోటీలను మిర్యాలగూడలో 'నందిని అవార్డ్స్2025' పేరుతో మార్చి 7 నుంచి 15 వరకు పట్టణంలోని కళాభా భారతిలో నిర్వహిస్తున్నట్లు మిర్యాలగూడ సాంస్కృతిక కళా కేంద్రం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పరిమి రామావతారం, పులి కృష్ణమూర్తిలు అన్నారు. శుక్రవారం పట్టణంలో మాట్లాడుతూ నవంబర్ 1 నుంచి 30 వరకు దరఖాస్తులను స్వీకరించి వచ్చిన దరఖాస్తుల్లో 8 పద్య నాటకాలు, 8 సాంఘిక నాటకాలకు సంబంధించి దరఖాస్తులను పరిశీలించి జనవరిలో పోటీలకు సంబంధించిన నోటిఫికేషన్ ఇస్తామన్నారు. పోటీలో పాల్గొనే కళాకారులకు రూ.50వేల పారితోషికం అందిస్తామన్నారు. అదేవిధంగా జాతీయ పద్య నాటిక పోటీల్లో ప్రథమ బహుమతి రూ.50వేలు, ద్వితీయ బహుమతి రూ.40వేలు, తృతీయ బహుమతి రూ.30వేలు, సాంఘిక నాటిక పోటీల్లో ప్రథమ బహుమతి రూ. 25వేలు, ద్వితీయ బహుమతి రూ.20వేలు, తృతీయ బహుమతి రూ.15వేలతోపాటు షీల్డ్ అందించ డం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పుల్లంపల్ల వెంకట లక్ష్మీ నారాయణశర్మ, ఉపేందర్, ఆర్.వీరప్రతాప్, ఎల్లయ్య, సత్యనారాయణ పాల్గొన్నారు.

## మురికినీటి సమస్యను పరిష్కరించాలి



ప్రజాపక్షం/బీబీనగర్ : మురికి నీటి సమస్యను పరిష్కరించాలని బాధితుడు దొంతిరెడ్డి విజయ్ రెడ్డి అన్నారు. బీబీనగర్ మండలంలోని రాఘవాపురం గ్రామంలో 4వ వార్డ్లో విజయ్ రెడ్డి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాల నుండి మురికి నీరు రోడ్డు పై పరుతుండడంతో అనేక ఇబ్బందులు పడుతున్నామన్నారు. మురికి నీరు వల్ల వచ్చే దుర్వాసనతో అనారోగ్యానికి గురి అవుతున్నట్లు చెప్పారు. గ్రామంలోని మురికి నీరు రోడ్డుపై పరదంతో అటుగా వెళ్లే వారు ప్రమాదాల బారిన పడుతున్నారని తెలిపారు. అధికారులకు ఎన్ని సార్లు చెప్పిన ఎవరు పట్టించు కోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రోడ్డు పక్కనే వున్న ఆంజనేయ స్వామి ఆలయం వరకు మురికి నీరు ప్రవహించడం వల్ల ఆలయానికి కూడ ఎవరు రావడం లేదన్నారు. ఇప్పటికైన అధికారులు స్పందించి వెంటనే మురుకి నీటి సమస్యను పరిష్కారించాలని కోరారు. నూతనంగా మురికి కాల్వ నిర్మాణం చేపట్టాలని కోరారు.

## కెజిబివి, మోడల్ స్కూల్ సందర్శన



ప్రజాపక్షం/గుండాల; యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండల కేంద్రంలోని కెజిబివి పాఠశాల, మోడల్ పాఠశాలను శుక్రవారం మండల వైద్యాధికారి డా. ప్రవీణ్కుమార్ సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని వంట గదులను, తరగతి గదులను పరిశీలించి తగిన సూచనలు చేశారు. మెనూ ప్రకారం విద్యార్థులు భోజనం అందిస్తున్నారా లేదా అని ఆరా తీశారు. విద్యార్థులు ప్రతి రోజు శుభ్రతను పాటిస్తూ ఆరోగ్యంపై తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. పాఠశాలలో పరిసరాలను పరిశీలించి చెత్త చెదారం ఉండకుండా చూడాలని ప్రిన్సిపాల్స్కు సూచించారు. అనంతరం సిక్ రూంలో ఉన్న విద్యార్థులు వైద్య పరీక్షలు నిర్వహించి మందులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు మత్తు పదార్థాలు, డ్రగ్స్కు బానిసలు కాకుండా వాటికి దూరంగా ఉంటూ ఒక లక్ష్యాన్ని ఏర్పర్చుకొని ముందుకు సాగాలని అన్నారు. మత్తు పదార్థాలు, డ్రగ్స్ వాడడం వలన ఆరోగ్య సమస్యలు రావడంతో పాటు జీవితం నాషనం అవుతుందని అన్నారు. ఈకార్యక్రమంలో కమ్యూనిటి హెల్త్ ఆఫీసర్ వెంకటేశం, పిహెచ్ఎన్ వనజకుమారి, హెల్త్ సూపర్వైజర్ కరుణ, ఏఎన్ఎం స్వర్ణలత, పాఠశాల ప్రిన్సిపాల్స్, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



## రైతులకు నష్టపరిహారం అందించాలి

ప్రజాపక్షం/ మిర్యాలగూడ: అకాల వర్షాలతో నష్టపోయిన రైతులకు ఎకరానికి రూ.30వేలు నష్ట పరిహారం అందించాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని ఐలాపురం గ్రామ శివారులో అకాల వర్షాలతో నేలకొరిగిన వరి పంటను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ఎన్నో కష్టాలు పడి చేసుకుంటున్నా ప్రకృతి వైపరీత్యాలతో తీవ్రంగా నష్టపోతున్నారని, పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.30వేల పరిహారం అందించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో వీరేపల్లి వెంకటేశ్వర్లు, ముడావత్ రవినాయక్, పాదూరి శశిధర్రెడ్డి, గోవింద్రెడ్డి, కోట శ్రీనివాస్రెడ్డి, సాయన్న, హనుమా నాయక్, నాగేశ్వర్రావు, వెంకటేశ్వర్లు, కృష్ణ పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు వేగవంతం



ప్రజాపక్షం/అర్వపల్లి : ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో నాణ్యత ప్రమాణాలు పాటించి కొనుగోలు వేగవంతం చేయాలని తహశీల్దార్ బి శ్రీకాంత్ అన్నారు. శుక్రవారం ఎంపిడిఓ కార్యాలయంలో ధాన్యం కొనుగోలుపై వివిధ శాఖలతో సమన్వయ సమావేశం నిర్వహించి మాట్లాడారు. కొనుగోలు కేంద్రాలలో మహిళా సంఘాలు ఏమైనా ఇబ్బందులు ఏర్పడిన తెలియజేయాలని సూచించారు. వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో కొనుగోలు చేసిన ధాన్యాన్ని కాంటాలు వేసి మిల్లులకు పంపించాలన్నారు. ఈ సమావేశంలో ఎంపిడిఓ గోపి, ఎస్ఐ సైదులు, మండల వ్యవసాయ అధికారి గణేష్, ఏపిఎం రాంబాబు, మహిళా సమాఖ్య అధ్యక్షురాలు స్వప్న, ఆర్ఐ జలంధర్, సిసిలు, వివిధ గ్రామాలకు చెందిన ధాన్యం కొనుగోలు నిర్వాహకులు పాల్గొన్నారు.

## జాబ్మేళా సద్వినియోగం

ప్రజాపక్షం/మోతె : నిరుద్యోగ యువతీ యువకులు ఈనెల 25న హుజూర్నగర్లో జరిగే మెగా జాబ్మేళాను సద్వినియోగం చేసుకోవాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కీసర సంతోష్ రెడ్డి, సీనియర్ నాయకులు సామ చిన్న వెంకటరెడ్డిలు శుక్రవారం వేరు వేరు ప్రకటనలలో కోరారు. రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్రెడ్డి, కోదాడ శాసనసభ్యులు నలమాద పద్మావతి రెడ్డిలు ఏర్పాటు చేసిన జాబ్మేళాలో సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్, తెలంగాణ డిజిటల్ ఎంప్లాయిస్ ఎక్స్ఛేంజ్ సహకారంతో గ్రామీణ ప్రాంతంలో ఎలాంటి ఉపాధి లేకుండా నిరుద్యోగంతో కొట్టు మిట్టాడుతున్న వారికి అండగా నిలువాలనే సంకల్పంతో జిల్లా వ్యాప్తంగా అర్హత కలిగిన ప్రతి ఒక్కరు జాబ్మేళాకు హాజరుకావాలన్నారు.

## నీట మునిగిన పంట పొలాలు

ప్రజాపక్షం/వేములపల్లి: గత మూడు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు చేతికి అందిన పంట పొలాలను నీట ముంచి రైతుల ఆశలపై నీళ్లు చల్లాయి. చేతికొచ్చిన పంట ను ఎలా కాపాడుకోవాలో తెలియక రైతుల కళ్ళల్లో నీళ్ళు తిరుగుతున్నాయి, ఇప్పటికే 60 పొలాలు ఆగమైపోయాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు,జరిగిన అకాల నష్టాన్ని ప్రభుత్వం గుర్తించి రైతులను ఆదుకోవాలనీ ఆశగా ఎదురుచూస్తున్నారు.



# కనీస మద్దతు ధరతోనే ధాన్యం విక్రయించాలి

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** గ్రామంలో వరిధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసింది రైతుల సంక్షేమం కొరకు గ్రామ సంఘాల ఆర్థిక చేయూత కొరకు ఏర్పాటు చేయడం జరిగింది రైతులందరు మన ధాన్యం కొనుగోలు కేంద్రంలో రైతులు ధాన్యం అమ్మి ప్రభుత్వం అందిస్తున్న కనీస మద్దతు ధర గ్రేడ్ "ఏ" రూ.2389, కామన్ గ్రేడ్ రూ.2369 సన్నధాన్యానికి అదనంగా రూ.500 అందిస్తుందని ప్రభుత్వం అందిస్తున్న మద్దతు ధరతోనే రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను ధాన్యం విక్రయించేలా అవగాహన కల్పించాలని డిఆర్‌డిఓ యర్రబెల్లి.శేఖర్ రెడ్డి అన్నారు.శుక్రవారం సెర్ప్ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల పిపిసిల ట్యాబ్ అప రేటర్లకు ఓపిఎంఎస్‌లో ట్యాబ్ ఎంట్రీ మీద శిక్షణ టిటిడిసి లోని జిల్లా మహిళా సమాఖ్య సమావేశ మందిరంలో నిర్వహించారు. ఈ శిక్షణ నుద్దేశించి ఆయన మాట్లాడుతూ రైతుల సంక్షేమం కోసం జిల్లాలో డిఆర్‌డిఏ(సెర్ప్) ద్వారా జిల్లాలోని గ్రామ సంఘాల ఆధ్వర్యంలో (20) మండలాల్లో (128) గ్రామాల్లో పిపిసి లు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.రైతులందరు వరి ధాన్యాన్ని ప్యాడికినర్ ద్వారా తూర్పార పట్టుకొని తాలు,మట్టిపెడ్డలు లేని ధాన్యాన్ని మాత్రమే కొనుగోలు కేంద్రాలకు తీసుకు వచ్చేలా రైతులకు తెలియజేయాలి.తప్పనిసరిగా తేమ శాతం 17 లోపు ఉన్న ధాన్యం ను ధాన్యాన్ని మాత్రమే కొనుగోలు చేయాలి.మిల్లుకు ధాన్యం పంపించిన మరుసటి రోజు మిల్లుకి వెళ్లి ట్రక్ చిట్ తీసుకొచ్చి ట్యాబ్ ఎంట్రీ పూర్తి చేసి



డియం సివిల్ సప్లయ్స్ కార్యాలయానికి షెడ్యూల్ ప్రకారం వెళ్లి బిల్లులు సమర్పించాలన్నారు. బిల్లుల చెల్లలింపులో ఎలాంటి అలసత్వం ప్రదర్శించరాదని తెలిపారు.40కిలోల700 గ్రాములు మాత్రమే తూకం వెయ్యాలి. హామాలీ చార్జీ క్వింటా ఒక్కటికి జిల్లా యంత్రాంగం నిర్ణయించిన రేటు రూ.45 మాత్రమే రైతుల దగ్గర నుండి ఇప్పించాలి కానీ ఎటువంటి అదనపు డబ్బులు కానీ ధాన్యం కానీ ఇప్పించరాదన్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో డిపియం(నాన్‌ఫామ్) వీరయ్య,ఎపిఎంలు బాషపాక చంద్రశేఖర్,శ్రీనివాస్,డిఎంసివిల్ సప్లయ్స్ ఆఫీస్ టెక్నీకల్ పర్సన్ ముబీన్, మార్కెటింగ్ ఎస్‌సిఆర్‌పిలు శాంత, నాగలక్ష్మీ,రేణుక,నిర్మల,దీపిక ఉన్నారు.



## మణికంఠ స్టీల్ ట్రేడర్స్ షాప్ ప్రారంభం

**ప్రజాపక్షం/దేవరకొండ;** దేవరకొండ పట్టణంలోని డిండి రోడ్డు వద్ద మాజీ జెడ్పిటిసి మారుపాకుల అరుణు సురేష్‌గౌడ్ ఏర్పాటు చేసిన మణికంఠ స్టీల్ ట్రేడర్స్ షాప్‌ను శుక్రవారం దేవరకొండ ఎంఎల్‌ఏ నేనావత్ బాలునాయక్ ముఖ్య అతిధిగా విచ్చేసి ప్రారంభించారు. ఈసందర్భంగా షాప్ యజమాన్యం అరుణ సురేష్‌గౌడ్‌కు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎంఎల్‌ఏ బాలునాయక్‌కు షాప్ యజమాని సురేష్‌గౌడ్ శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి చైర్మన్ నాయిని జమున మాధవ రెడ్డి, నల్గొండ పార్లమెంట్ కో ఆర్డినేటర్ సిరాజ్‌ఖాన్, వెంకటయ్య గౌడ్, పిఏసిఎస్ చైర్మన్ వేణుధర్‌రెడ్డి, బిక్కునాయక్, రాంసింగ్, వెంకటేష్‌గౌడ్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



## శ్రీశ్రీశ్రీ ధ్యానాంజనేయ విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవానికి ఆహ్వానం

**ప్రజాపక్షం/దేవరకొండ;** దేవరకొండ పట్టణంలోని 18వ వార్డులో నూతనంగా కొలువుదీరిన శ్రీశ్రీశ్రీ ధ్యానాంజనేస్వామి విగ్రహా ప్రతిష్ఠ మహోత్సవం నవంబర్ 01న జరుగుతుందని ఈ ప్రతిష్ఠ మహోత్సవ కార్యక్రమానికి హాజరుకావాలని బిఆర్‌ఎస్ దేవరకొండ నియోజకవర్గ నాయకులు వడ్త్య రమేష్‌నాయక్‌కు శుక్రవారం మాజీ కౌన్సిలర్ కరుణ అంజిగౌడ్ ఆహ్వాన పత్రిక అందజేశారు. ఈకార్యక్రమంలో కాలనీ వాసులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

**ప్రజాపక్షం/గుండాల;** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండల కేంద్రంలో 11 కేవి ఫీడర్ లైన్ కింద ఉన్న చెట్లను కటింగ్ చేయడం కొరకు మధ్యాహ్నం 12 గంటల నుండి 3 గంటల వరకు మండల కేంద్రంలో విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని ఏఈ ఎ.నర్సింహులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

## ఎజెఆర్ ఆపన్నహస్తం

**ప్రజాపక్షం/వలిగొండ :** వలిగొండ మండల పరిధిలో మొగిలి పాక గ్రామానికి చెందిన మచ్చ నాగ స్వామి అనారోగ్యంతో మరణించారు. అని సమాచారం తెలిసి వారి కుటుంబ సభ్యులకి ఏజెఆర్ ఫౌండేషన్ అధినేత రూ.5000 ఆర్థిక సహాయం అందజేశారు.



# ప్రతి హామీని నెరవేరుస్తాం



**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి :** మండల వ్యాప్తంగా వివిధ గ్రామాలకు చెందిన 47 లబ్ధిదారులకు రూ.47,05,452 మొత్తం గల కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అందజేశారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో చెక్కులను పంపిణీ చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చడమే కాకుండా దేశంలో ఎక్కడా లేని విధంగా అనేక సంక్షేమ పథకాలు అభివృద్ధిని సమపాళ్లల్లో చూపిస్తూ దూసుకుపోతున్న రాష్ట్రం తెలంగాణ అని మహిళలకు సముచిత స్థానం కల్పించడమే కాకుండా అన్ని రకాలుగా ఆదుకొంటూ ప్రజాపాలన అందిస్తున్నన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దారు శ్రీనివాస్ రెడ్డి, ఎండిఓ భాస్కర్, మున్సిపల్ కమిషనర్ అంజన్ రెడ్డి, మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ గుత్తా వెంకట్ రెడ్డి, డిసిసి వైస్ ప్రెసిడెంట్ కళ్లెం రాఘవరెడ్డి, జిల్లా సీనియర్ నాయకులు సామ మధుసూదన్ రెడ్డి, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు మర్రి నర్సింహారెడ్డి పాల్గొన్నారు.

### చెక్కులు పంపిణీ

**ప్రజాపక్షం/వలిగొండ :** వలిగొండ మండల కేంద్రంలోని రైతు వేదికలో 59 లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి , షాదీ ముబారక్ చెక్కులను భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా పాలనలో ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతాయి అని అన్నారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ ఆర్డిఓ శేఖర్ రెడ్డి, తహసిల్దార్ దశరథ పాల్గొన్నారు.

# ట్రిపుల్ ఆర్ అలైన్మెంట్ మార్చాలి

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వస్తే అలైన్మెంట్ మారుస్తామన్న కాంగ్రెస్ ఎమ్మెల్యే లు రైతలకు ఇచ్చిన మాట ఏమైందని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు జి నాగయ్య ప్రశ్నించారు.శుక్రవారం రోజున నల్లగొండ లోని దొడ్డి కొమరయ్య భవన్లో జరిగిన వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఆఫీస్ బేరర్స్ సమావేశానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం త్రిబుల్ ఆర్ కోసం భూసేకరణ చేయాలని నిర్ణయించింది భువనగిరి జిల్లాలో తుర్కపల్లి,యాదగిరిగుట్ట,భువనగిరి,వలిగొండ,చౌటుప్పల్,నారాయణపురం మండలాలతో పాటు నల్లగొండ జిల్లాలోని గట్టుప్పల్,మర్రిగూడెం,చింతపల్లి మండలాల్లో వేల ఎకరాల రైతుల పట్టా భూములు త్రిబుల్ ఆర్ భూసేకరణలో కోల్పోతున్నారని ప్రధానంగా చిన్న సన్నకారు రైతులే నిర్వాసితులవుతున్నారు భూములు కోల్పోతున్న రైతులకు రాష్ట్ర ప్రభుత్వం అన్యాయం చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నారీ ఐలయ్య జిల్లా నాయకులు కత్తుల లింగస్వామి. చింతపల్లి లూర్దు మారయ్య. ఉదు గుండ్ల రాములు. జటావత్ రవి నాయక్. మన్నె బిక్షం .చెరుకు పెద్దలు తదితరులు పాల్గొన్నారు.






## పూజా సామాగ్రి అందజేత

**ప్రజాపక్షం/డిండి;** దాన ధర్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శుక్రవారం గ్రామీణ ప్రాంతంలోని గ్రామ దేవతలకు కార్తీక మాసం సందర్భంగా నిత్య దీపారాధన నిమిత్తం పూజా సామాగ్రి అందజేశారు. డిండి మండలంలోని గౌరారం పెద్దమ్మ తల్లి ఆలయం, ఈదమ్మ దేవాలయం, ఖానాపురం రేణుక ఎల్లమ్మ దేవాలయం, శివాలయం, చందంపేట మండలంలోని గన్నేర్లపల్లి, గుంటిపల్లి లోని సుబ్రహ్మన్యేశ్వర స్వామి దేవాలయం, పోలేపల్లిలోని హనుమాన్ ఆలయం, కనకదుర్గ ఆలయాలకు నిత్య దీపారాధన పూజ సామాగ్రిని ట్రస్ట్ సభ్యులు గోలిరామ్ పంపిణి చేశారు. దాతల సహకారంతో రాష్ట్రంలోని 500 గ్రామీణ దేవాలయాలకు నిత్య దీపారాధన పూజా సామాగ్రి అందిస్తున్నట్లు ఆయన తెలిపారు.

## 25న మెగా జాబ్ మేళా

**ప్రజాపక్షం/చింతలపాలెం :** హుజూర్‌నగర్ లో జరిగే మెగా జాబ్ మేళాను నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ నందిరెడ్డి ఇంద్రారెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు. ఈనెల 25న హుజూర్‌నగర్ లోని పెర్ల ఇన్ఫినిటి ఇంటర్నేషనల్ స్కూల్‌లో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో జరుగుతున్న మెగా జాబ్‌మేళాలో అనేక ప్రైవేట్, ప్రభుత్వ అనుబంధ కంపెనీలు ఎస్‌సిసిఎల్, ఎల్‌డిఈఈటీ సంయుక్త సౌజన్యంతో హుజూర్‌నగర్‌లో జరిగే మెగా జాబ్‌మేళాను చింతలపాలెం మండల యువతి యువకులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## జాగృతి రాష్ట్ర కార్యదర్శిగా అశోక్ యాదవ్



**ప్రజాపక్షం/డిండి;** తెలంగాణ జాగృతి రాష్ట్ర కార్యదర్శిగా డిండి మండలంలోని కామేపల్లి గ్రామానికి చెందిన శిమర్ల అశోక్ యా దవ్ ఎన్నికయ్యారు. ఈమేరకు నియామక పత్రాన్ని జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు, ఎంఎల్‌సి కల్వకుంట్ల కవిత శుక్రవారం నియామక పత్రాన్ని అందజేశారు. జాగృతి సంస్థ ఆశయాలు, లక్ష్యాలకనుగుణంగా పనిచేయాలని కవిత సూచించారు. అశోక్ యాదవ్ తెలంగాణ ఉద్యమకారుడిగా, ఉస్మానియా యూనివర్సిటిలో ప్రస్తుతంలా పరిశోదక విద్యార్థిగా కొనసాగుతున్నారు. భవిష్యత్తులో నిర్వహించే ఉద్యమాల్లో పాల్గొని జాగృతి సంస్థ బలోపేతానికి , రాజకీయ భవిష్యత్తుకోసం తెలంగాణ ప్రజల ఆకాంక్షల మేరకు కవిత చేసే ప్రతి పోరాటంలో అగ్రభాగాన ఉంటానని తెలిపారు.

# ఉద్యమాలతోనే ప్రజా సమస్యలు పరిష్కారం



**-సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె. సాబీర్ పాషా**

**ప్రజాపక్షం/చంద్రుగొండ:** ఉద్యమాలతోనే ప్రజా సమస్యలు పరిష్కారం అవుతాయని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషా అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని సీతాగూడెం గ్రామంలో మండల సమితి సమావేశం నిర్వహించగా, ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఆయన హాజరై మాట్లాడుతూ ప్రజా ఉద్యమాలే సిపిఐకి ఆయుధమని అన్నారు. అర్హులైన పేదవారందరికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని కోరారు. ఖమ్మంలో డిసెంబర్ 26న జరుగుతున్న శతాబ్ది ఉత్సవ ముగింపు సభకు ప్రజలంతా ఐక్యంగా తరలి రావాలని పిలుపునిచ్చారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో సిపిఐ పార్టీ పోటీ చేస్తుందని తెలిపారు. పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని సూచించారు. ఈకార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు గార్లపాటి రామనాథం, జడ శ్రీను, మండల కార్యదర్శి బొర్రా కేశవరావు, నాయకులు గంగుల లక్ష్మీ నారాయణ, కురసం రాములు, సొసైటీ డైరెక్టర్ కనకం ఆంజనేయులు, కేసరి రాఘవులు, బొర్రా నారాయణ, బీరకాయల వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు సకాలంలో సమర్థవంతమైన వైద్య సేవలు అందించాలి



**- కలెక్టర్ జితేష్ వి పాటిల్**

**ప్రజాపక్షం/భద్రాద్రికొత్తగూడెం :** ప్రజలకు సకాలంలో సమర్థవంతమైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. జిల్లా వ్యాప్తంగా నవంబర్ 1 నుండి 7 వరకు జరిగే జాతీయ ఆరోగ్య మిషన్ బృంధం జిల్లాలో పర్యటించనున్న నేపథ్యంలో ముందస్తు ఏర్పాట్లుకు, ఆరోగ్య కేంద్రాల స్థితిగతులను స్వయంగా పరిశీలించేందుకు జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ శుక్రవారం పలు కేంద్రాలను సందర్శించారు. ఈ సందర్భంగా రేగళ్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, చాతకొండ పల్లె దావాఖాన, ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాలను సందర్శించారు. ఆయా కేంద్రాలతో వైద్య సిబ్బంది హాజరు, ఔషద నిల్వలు, శుభ్రత, శానిటేష్, టీకా కార్యక్రమాల పురోగతి, గర్భిణీల, నావజాత శిశువులు, పిల్లలకు అందిస్తున్న సేవలను సమీక్షించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రోగులకు అవసరమైన వాటిని అందుబాటులో ఉంచాలన్నారు. జిల్లాలోని అన్ని ఆస్పత్రుల్లో అవసరమైన సదుపాయాలు పూర్తిగా సిద్ధంగా ఉంచాలని, ఆరోగ్యమిషన్ పర్యటన నాటికి పనులు పూర్తి చేయాలన్నారు. ఆస్పత్రి ప్రాంగణాల్లో పరిశుభ్రత, పచ్చదనం ఉట్టిపడేలా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. నాణ్యమైన ఆరోగ్య సేవలు అందించడంతో పాటు రోగులతో వైద్యులు, సిబ్బంది మర్యాద పూర్వకంగా మెలగాలన్నారు. కేంద్ర జాతీయ ఆరోగ్యమిషన్ బృంధం పర్యటన విజయవంతం కావడానికి అంతా సమన్వయంతో పనిచేయాలన్నారు. ఈ పర్యటనలో జిల్లా వైద్యా, ఆరోగ్యశాఖ అధికారి డా.విజయలక్ష్మి, వైద్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గుంతలమయంగా రహదారులు..!



**ప్రజాపక్షం/బూర్గంపాడు:** బూర్గంపాడు మండలంలోని ప్రధాన రహదారులు, గ్రామీణ ప్రాంతాల రోడ్లు అన్ని గుంతల మయంగా దర్శనమిస్తూ ప్రమాదాలకు నిలయంగా మారాయని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గోపిరెడ్డి రమణారెడ్డి ఆరోపించారు. డిజిటల్ క్యాంపెనింగ్‌లో భాగంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, పినపాక నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు రేగా కాంతారావు ఆదేశాల మేరకు ఆయన శుక్రవారం మండల కేంద్రం బూర్గంపాడు నుండి కుక్కునూరు వెళ్లే ప్రధాన రహదారి చెరువుగా మారి తలపిస్తున్న రోడ్డుపై ఆయన ఆధ్వర్యంలో మండల సీనియర్ నాయకులు గుంతలతో సెల్ఫీ కార్యక్రమంలో పాల్గొన్నారు. అదే విధంగా సారపాక సెంటర్ నుండి రెడ్డిపాలెం వెళ్లే ప్రధాన రహదారి, సారపాక పెట్రోల్ బంక్ మూల మలుపు వద్ద గుంతల మయంగా మారి ప్రమాదకరంగా ప్రమాదాలకు నిలయంగా పెద్ద పెద్ద గుంతలతో, వర్షపు నీరు నిలిచి వాహన చోదకులకు, కాలినడకన వెళ్లే వారికి చాలా ఇబ్బంది కరంగా మారిందని ఆ దృశ్యాలతో సెల్ఫీ దిగారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి దాదాపు రెండు సంవత్సరాలు పూర్తి కావస్తున్నా కమిషన్ల కోసం కక్కుర్తి పడి ప్రజా శ్రేయస్సు పట్టించుకోవడం లేదన్నారు. బూర్గంపాడు మండలంలోని అన్ని ప్రధాన రహదారిపై గుంతలు పడి రోడ్డుపై ప్రజలు నిత్యం అవస్థలు పడుతూ, అనేక ప్రమాదాలు జరుగుతున్నా కాంగ్రెస్ ప్రభుత్వం నిమ్మకి నీరెత్తినట్లుగా వ్యవహరిస్తుందన్నదని ఆరోపించారు. తక్షణం గుంతలమయంగా మారిన రోడ్లకు మరమ్మత్తులు చేయించాలని వారు డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు పాల్గొన్నారు.

# పోలియో నిర్మూలన ప్రతీ ఒక్కరి బాధ్యత




**- ఎంఎల్ఏ డా.తెల్లం వెంకట్రావు**

**ప్రజాపక్షం/భద్రాచలం :** పోలియో నిర్మూలన ప్రతీ ఒక్కరి బాధ్యతని స్థానిక శాసన సభ్యులు డా.తెల్లం వెంకట్రావు అన్నారు. ప్రపంచ పోలియో దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం రోటరీక్లబ్ ఆఫ్ రివర్ సైడ్, భద్రాచలం, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థులతో పట్టణంలో భారీర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని జెండా ఊపి ప్రారంభించిన ఆయన మాట్లాడారు. రోటరీ సంస్థ ప్రపంచ వ్యాప్తంగా పోలియో నిర్మూలన కోసం వ్యాక్సిని అందిస్తోందని తెలిపారు. ప్రభుత్వాలు, రోటరీ వంటి స్వచ్ఛంద సంస్థలు ఈ కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్తూ ప్రభుత్వ వైద్య ఉద్యోగులు ప్రతీ ఇంటిలో ఏడాదికి రెండు సార్లు పోలియో చుక్కలు వేసి దేశాన్ని పోలియో రహితంగా మార్చాలని సూచించారు. అనంతరం రోటరీ ఇంటర్నేషనల్ గవర్నర్ బూసిరెడ్డి శంకర్ రెడ్డి, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ జాన్ మిల్టన్ తదితరులు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో డా.రమేష్ బాబు, ధనికొండ రాఘవయ్య, గంజి సంపత్, కొడాలి శ్రీనివాస్, బుడగం శ్రీనివాస్, తుమ్మలపల్లి ధనేశ్వరరావు, దాట్ల శ్రీనివాసరాజు, కిరణ్ కుమార్, హిమజ, శ్రీను, నాగసమీర, రాఘుసుమ తదితరులు పాల్గొన్నారు.

# బయో వ్యర్థాల నిర్వహణ సమర్థవంతంగా నిర్వహించాలి : కలెక్టర్



**ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం :** జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు ఆస్పత్రుల్లో బయోవ్యర్థాల నిర్వహణ సమర్థవంతంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో ఆస్పత్రుల్లో బయోవ్యర్థాల నిర్వహణపై జిల్లా స్థాయి సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రోగుల ఆరోగ్య భద్రత, పర్యావరణ పరిరక్షణ కోసం ఆస్పత్రుల్లో బయో వ్యర్థాల సక్రమ నిర్వహణ అత్యవసరం అన్నారు. వ్యర్థాలను వర్గీకరించి ప్రత్యేక కంటైనర్లలో నిల్వచేయడం, వాటిని గుర్తించి సర్టిఫైడ్ ఏజెన్సీల ద్వారా సమయానికి సేకరించి శాస్త్రీయ పద్ధతుల్లో నిర్వీర్యం చేయడం అనివార్యం అన్నారు. ప్రతీ ఆస్పత్రి పరిశుభ్రత, వ్యర్థాల నిల్వ ప్రదేశాలు, సేకరణ విధానం, రవాణా వహనాల శానిటేషన్ వంటి అఅంశాలపై పర్యవేక్షణ మరింత బలోపేతం చేయాలన్నారు. పర్యావరణ కాలుష్య నియంత్రణ మండలి అధికారులు ఆస్పత్రులను తరుచూ పరిశీలించి బయో వ్యర్థాల నిబంధనలు ఉల్లఘింస్తే సంస్థలపైతగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆర్ఎంపిలు, ఇతర వ్యక్తులు బయోవ్యర్థాలు బహిరంగ ప్రదేశంలో, మున్సిపాలిటీ వ్యర్థాలతో కలిపితే చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా వైద్యాధికారి డా.విజయలక్ష్మి, డిసిహెచ్ఓ డా. రవిబాబు, పబ్లిక్ హెల్త్ డిపార్ట్‌మెంట్ డిఇ శ్రీనివాస్, మున్సిపల్ కమీషనర్ సుజాత, మణుగూరు, ఇల్లెందు మున్సిపల్ కమీషనర్లు శ్రీకాంత్‌తో పాటు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# బస్సుదగ్ధం దుర్ఘటనపై జిల్లా బార్ అసోసియేషన్ దిగ్భ్రాంతి

**ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం :** హైదరాబాద్ నుండి బెగుళూరుకు బయలు దేరిన కావేరి ట్రావెల్స్ బస్సు ఏపిలోని కర్నూలు జిల్లాలో దగ్ధమైన దుర్ఘటన పట్ల జిల్లా బార్ అసోసియేషన్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ఘటనలో ప్రాణాలో కోల్పోయిన వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. గాయపడిన వారికి అత్యవసర వైద్య సహాయం అందించాలని రెండు రాష్ట్ర ప్రభుత్వాలను బార్ అసోసియేషన్ కోరింది.

# పశువులకు గాలికుంటు వ్యాధి టీకాలు వేయించాలి



**ప్రజాపక్షం/ఏన్కూరు :** పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించాలని మండల పశు వైద్యాధికారి డాక్టర్ సుబ్బారావు కోరారు. శుక్రవారం మండల పరిధిలోని భగవాన్ నాయక్ తండ, అక్కినాపురం తండా, హిమామ్ నగర్ గ్రామాలలో సుమారు 195 పశువులకు టీకాలు వేయడం జరిగిందని ఆయన అన్నారు. మండలంలో ఉన్న 6500 పశువులకు గాను ఇప్పటివరకు 3150 పశువులకు టీకాలు వేయడం జరిగిందన్నారు. మండల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని పశువులకు గాలికుంటు వ్యాధులు రాకుండా చూసుకోవాలని డాక్టర్ సుబ్బారావు కోరారు.

# పెద్దమ్మతల్లికి ఘనంగా పంచామృతాభిషేకం



**ప్రజాపక్షం/పాల్వంచ :** మండల పరిధి కేశవాపురం, జగన్నాధపురం గ్రామాల మద్యన కొలువై ఉన్న (శ్రీ కనకదుర్గ) పెద్దమ్మతల్లి దేవాలయంలో అమ్మవారికి శుక్రవారం ఘనంగా పంచామృతాలతో ఘనంగా అభిషేకం నిర్వహించారు. ముందుగా దేవస్థాన అర్చకులు, భక్తులు ముందుగా మేళతాళాలతో జన్మస్థలం వద్ద నున్న అమ్మవారికి పంచామృతాలు, పసుపు, కుంకుమ, గాజులు, హారతి సమర్పించారు. అనంతరం ఆలయంలోని అమ్మవారి మూలవిరాట్‌కు పంచామృతాలతో అభిషేకం అనంతరం పంచ హారతులు, నివేదన, నీరాజన, మంత్ర పుష్పం తదితర ప్రత్యేక పూజలు జరిపించారు.

# భార్యను గొడ్డలితో నరికి హత్య చేసిన భర్త



**-వివాహేతర సంబంధమే కారణం**
**-కల్లూరు రూరల్ సిఐ ముత్తిలింగం**

**ప్రజాపక్షం/ఏన్కూరు :** పరాయి వ్యక్తితో తన భార్య వివాహేతర సంబంధం పెట్టుకుందని కళ్ళతో చూసిన భర్త తట్టుకోలేక ఆగ్రహించి భార్యను గొడ్డలితో నరికి హత్య చేసిన సంఘటన మండల పరిధిలోని కాలనీ నాచారం గ్రామంలో శుక్రవారం ఉదయం జరిగింది. కల్లూరు రూరల్ సీఐ ముత్తిలింగం తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మండల పరిధిలోని కాలనీ నాచారం గ్రామానికి చెందిన తాటి రామారావు, గోవర్శినికి గత కొన్ని సంవత్సరాలు క్రితం పెళ్లయింది. ముగ్గురు పిల్లలు ఉన్నారు. గత సంవత్సర కాలంగా గోవర్శిని అదే గ్రామానికి చెందిన అఖిల్ అనే యువకునితో వివాహేతర సంబంధం పెట్టుకుంది. వీరిద్దరూ కలిసి గత ఆరు నెలల క్రితం విజయవాడ వెళ్లి సహజీవనం సాగించారు. ఈ విషయం గ్రామంలో తెలవడంతో భర్త రామారావు బంధువులు గోవర్శిని పిలిపించి పంచాయతీ చేశారు. అయినప్పటికీ వినకుండా ఆమె మరలా అఖిల్ ని తీసుకొని వెళ్ళిపోయింది. ఈ నేపద్యంలో గత మూడు రోజుల క్రితం గోవర్శిని ఆళ్లపల్లి దగ్గర కస్తూర్బా పాఠశాలలో చదువుతున్న తన కూతుర్ని చూసేందుకు వెళ్ళింది. విషయం తెలుసుకున్న భర్త రామారావు హాస్టల్ వద్దకు వెళ్లి భార్య గోవర్శిని తీసుకొని తన ఇంటికి కాలనీ నాచారం వచ్చాడు. భార్యతో మనిద్దరం మంచిగా ఉందామని అతను చెప్పడంతో గోవర్శిని నిరాకరించింది. దీంతో ఆగ్రహించిన భర్త రామారావు నిద్రిస్తున్న సమయంలో గోవర్శిని గొడ్డలితో నరికి చంపాడు. గోవర్శిని తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు విషయం తెలుసుకున్న ఏంకూరి ఎస్సై సంధ్య తమ సిబ్బందితో సంఘటన స్థలానికి వెళ్లి వివరాలు సేకరించారు. పోస్టుమార్టం నిమిత్తం ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# చిన్నారులతో కలిసి వివాహిత ఆత్మహత్యాయత్నం



**-పరిస్థితి విషమం -ఖమ్మం ఆసుపత్రికి తరలింపు**

**ప్రజాపక్షం/సత్తుపల్లి:** కలుపు మందును కూల్ డ్రింక్ లో కలిపి, తాను త్రాగి, పిల్లలకు త్రాగించి బలవన్మరణానికి పాల్పడి ప్రాణపాయ స్థితి లోకి వెళ్ళిన ఘటన శుక్రవారం చోటు చేసుకుంది. బంధువులు తెలిపిన వివరాల ప్రకారం సత్తుపల్లి మున్సిపాలిటీ పరిధిలోని ద్వారకాపురిలో నివాసముంటున్న పఠాన్ సల్మా ప్రైవేట్ కంపెనీలో పని చేస్తుంది. భర్త సలీం బజాజ్ షోరూం లో మెకానిక్ గా పనిచేస్తూ జీవనం సాగిస్తుండగా పటాన్ సల్మా, సలీం దంపతులకు పటాన్ నస్మిన్ (9), సయాన్ (6) కుమారులన్నారు. జీవితం సాఫీగా సాగుపోతున్న తరుణంలో భార్యభర్తల మద్యమనస్పర్ధలు పచ్చని సంసారంలో చిచ్చు రేపాయి. కుటుంబ కలహాల నేపథ్యంలో సల్మా కలుపు మందును కూల్ డ్రింక్ లో కలిపి పిల్లలకు ఇవ్వగా పెద్ద కుమారుడు నస్మిన్ తాగేందుకు నిరాకరించి బయట పారబోశాడు. చిన్న కుమారుడు సయాన్ (6) కలుపు మందు కలిపిన కూల్ డ్రింక్ ను తల్లితో పాటు తాగాడు. చుట్టుపక్కల వారు గమనించి, స్థానిక సత్తుపల్లి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు పరిస్థితి విషమంగా ఉందని మెరుగైన వైద్యం నిమిత్తం ఖమ్మం ఆస్పత్రికి తరలించాలని సూచించంటంతో కుటుంబ సభ్యులు హుటా హుటిన ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# నిరుద్యోగులకు ఉద్యోగ ఉపాధి కల్పించడమే ప్రధాన లక్ష్యం


**ఎమ్మెల్యే రాగమయి దయనంద్ దంపతులు**





**ప్రజాపక్షం/సత్తుపల్లి:** ఉపాధి కేవలం బ్రతకడానికే కాకుండా బ్రతుకునే మర్చుతుందని, మనల్ని, మన కుటుంబాన్ని మార్చే శక్తి ఉపాదికే ఉందని, సరైన ఉపాధి ఒక కుటుంబంతో పాటు తరాన్నే మార్చగలదని సత్తుపల్లి శాసనసభ్యులు డా.మట్టా రాగమయి దయానంద్ విజయ్ కుమార్ దంపతులు అన్నారు. శుక్రవారం పట్టణంలోని రాణి సెలబ్రేషన్స్ లో ఈనెల 26న జరగనున్న మెగా జాబ్ మేళాకు సంబంధించి అన్ని శాఖల అధికారులతో ఎమ్మెల్యే దంపతులు రివ్యూ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ కష్టపడి పనిచేసే ప్రతి ఒక్కరికీ ఉపాధి అవకాశాలు కల్పించడమే తమ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. చదువుకున్న ప్రతి విద్యార్థికి ఉద్యోగావకాశం కల్పించడం, అలాగే చదువు పూర్తిచేయని వారికి కూడా జీవనోపాధి చూపించడం తమ కర్తవ్యమన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో అవగాహన లోపమే యువత నిరుద్యోగానికి ప్రధాన కారణమని, అలాంటి వారందరూ ఈ జాబ్ మేళాలో పాల్గొని తమ భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలని పిలుపునిచ్చారు. అందరి భాగస్వామ్యంతో చదువుకున్న వారితో పాటు చదువు పూర్తిచేయని వారు, దివ్యాంగులు, మహిళలు, యువత పెద్ద సంఖ్యలో హాజరై ఉద్యోగులుగా తిరిగి వెళ్లాలన్నారు. ఇంటర్వ్యూలకు హాజరయ్యే వారికి, వారికి తోడుగా వచ్చే తల్లిదండ్రుల కోసం కూడా ప్రత్యేక వసతి, భోజన ఏర్పాట్లు చేసినట్లు ఎమ్మెల్యే రాగమయి దయనంద్ తెలిపారు. నైపుణ్యం గల ఎందరో అవగాహన లోపంతో ఉపాధి అవకాశాలను కోల్పోయి, గ్రామాలలో చిన్నా, చితకా పనులు చేస్తూ చెడు వ్యసనాలకు బానిసలు అవుతున్నారని, అలాంటి వారితో పాటు కృషి, పట్టుదల ఉన్న ప్రతి ఒక్కరిని కార్పొరేట్ కంపెనీలలో ఉద్యోగులుగా చూడటమే తమ ప్రయత్నమన్నారు. గతంలో కార్పొరేట్ కంపెనీల వద్దకు మనం వెళ్లి ఉద్యోగ అవకాశాలు వెతుక్కునే వారమని, నేడు కార్పొరేట్ కంపెనీలను మీ వద్దకే తీసుకొస్తున్నామని ఈ చక్కటి అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని తద్వారా శాశ్వత ఉపాధి లభించడంతోపాటు సమాజంలో గౌరవం గుర్తింపు దక్కుతాయన్నారు. ఈ జాబ్ మేళాకు హాజరయ్యే ప్రతి ఒక్కరికి అవకాశం ఉంటుందన్నారు. అక్టోబర్ 26 ఆదివారం సత్తుపల్లి పట్టణం, రాణి సెలెబ్రేషన్స్ ఫంక్షన్ హాల్ లో ఉదయం 09:00 గంటలకు సుమారు 80 కంపెనీలతో ప్రారంభం కానున్న ఈ మెగా జాబ్ మేళా కార్యక్రమంలో సత్తుపల్లి నియోజకవర్గ అన్ని ప్రభుత్వ శాఖ అధికారులు భాగస్వామ్యం కావాలని, ప్రతి ఒక్కరూ వారి సహాయ, సహకారాలు అందించాలని ఎమ్మెల్యే డా. మట్టా రాగమయి, దయానంద్ దంపతులు విజ్ఞప్తి చేశారు. ప్రతి గ్రామంలో, పట్టణం లో నిరుద్యోగ యువత కు ఈ జాబ్ మేళా గురించి తెలియజేసి, నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశం కల్పిద్దామని తెలియజేశారు. సత్తుపల్లి నియోజకవర్గంలో ఎంతో మంది యువత ఉద్యోగం కోసం ఎదురు చూస్తున్నారని అందుకోసమే మేము సింగరేణి వారి తో చర్చించి ఈ కార్యక్రమం చెప్పటటం జరిగిందన్నారు. ఒక్క నిరుద్యోగికి ఐనా ఉద్యోగం వస్తే మేము ఎంతో సంతోషిస్తామని, వారి కుటుంబం ఎంతో సంతోషపడుతుందన్నారు. ఈ నెల 26వ తేదీన జరగనున్న మెగా జాబ్ మేళా సింగరేణి కంపెనీ వారి సౌజన్యంతో, ఎమ్మెల్యే దంపతుల ప్రత్యేక కృషితో నిర్వహణ జరగనుండటం అభినందనీయమని అధికారులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కల్లూరు ఏసిపి ఎన్ రఘు, వైరా సీఐ సాగర్, సత్తుపల్లి తహశీల్దార్ పున్నం సత్యనారాయణ, మండల పరిషత్ అధికారి నాగేశ్వరరావు, కిష్టారం ఓసి పీవో నరసింహారావు, జలగం వెంగళరావు ఓపెన్ కాస్ట్ పిఓ ప్రహ్లాద్, కల్లూరు, పెనుబల్లి, తల్లాడ, వేంసూరు తహశీల్దార్లు, మండల పరిషత్ అధికార్లు, జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు నారాయణవరపు శ్రీనివాస్, మార్కెట్ కమిటీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, బెటాలియన్ కమాండెంట్, కాంగ్రెస్ పార్టీ నాయకులు దొడ్డా శ్రీనివాసరావు, కమల్ పాషా, వందనపు సత్యనారాయణ, ఏఓ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# అల్పపీడనంతో రైతుల ఆందోళన



**ప్రజాపక్షం/కల్లూరుః** బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనంవాయుగుండంగా మారడంతో రైతులు ఆందోళన చెందుతున్నా రు. దీని ప్రభావంతో గత రెండు రోజుల నుంచి ఓ మోస్తారు వర్షా లతో పెట్టుబడులు కోల్పోవాల్సి వస్తుందని అన్నదాతలు వాపోతు న్నారు. పొట్ట దశ నుంచి కంకులు గట్టిపడే దశలో ఉన్న మరికొన్ని వరి పొలాల్లో వరి నేల వాలిందని, మరికొన్ని గ్రామాలలో వరి కోసి కల్లాలలో ఆర బోశారని, ఈ సమయంలో అన్ని విధాలుగా చేతికందే దశలో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

**మెట్ట మాగాణి రైతుల్లో గుబులు...**

చిన్న కోరుకొండి, పెద్ద కోరుకొండి, చెన్నూరు, లింగాల, చంద్రుపట్ల, రఘునాథ్ గూడెం తదితర గ్రామాలలో చురు పట్ట కంకులు, గట్టిపడే దశలో ఉన్నాయి. ఈ సమయంలో ఈదురుగాలులుతో వరిపాయలు, వరి పైరు కొన్ని పొలాల్లో నేలవాలగా మరికొన్ని ఈ భారీ వర్షాలకు ఏర్పడుతుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. భారీ వర్షాలు వలన పత్తి వరి పంటకు తీవ్రంగా నష్టం వాటిల్లుతుందని రైతులు తెలుపుతున్నారు. దిగుబడులపై ప్రభావం ఒక్కో రైతు ఎకరాకు ఇప్పటికే 25000 వరకు పెట్టుబడులు పెట్టారు. ప్రస్తుతం చిరు పొట్ట కంకులు వేయగా ఈ దశలో ఓ మోస్తారు వర్షాలు ఈదురు గాలులకు పంటలకు తీవ్రంగా నష్టం వాటిల్లుతుందని రైతులు ఆందోళన చెందుతున్నారు. మండల పరిధి లోని 33,400 ఎకరాలలో వరి పంట, పత్తి పంట 2500 ఎకరాలలో రైతులు కొనసాగిస్తూ ఉండగా పత్తి పంట పై కాయలు నల్లబడి రాలిపోతుందని వాపోతున్నారు.

# సాయిస్ఫూర్తిలో డ్రోన్ టెక్నాలజీపై వర్క్ షాప్



**ప్రజాపక్షం/సత్తుపల్లిః** మండల పరిధిలోని సాయిస్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాలలో ఈసిఈ, ట్రిపుల్ 3, 4 సంవత్సరం విద్యార్థులకు డ్రోన్ టెక్నాలజీ పై 3 రోజుల వర్క్ షాప్ ను రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇండియా చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ యన్.కార్తీక్ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. గత మూడు రోజులు జరుగుతున్న ఈ వర్క్ షాప్ శుక్రవారంరో ముగిసిందని, ఐఈటిఈ సహకారంతో ఈసిఈ,ట్రిపుల్ విభాగాల వారి సమన్వయంతో ఈ వర్క్ షాప్ నిర్వహించినట్లు కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ దాసరి ప్రభాకర్ రెడ్డి తెలిపారు. చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఎన్.కార్తీక్ మాట్లాడుతూ ఈ డ్రోన్ టెక్నాలజీ ఇంజనీరింగ్ తో సహా వివిధ రంగాలలో పరిశోధన, అభివృద్ధిపై దృష్టి సారించాలని దీని నిర్దిష్ట లక్ష్యం విద్యార్థినీ, విద్యార్థులకు ప్రాజెక్టుల ద్వారా తెలియజేయబడుతుందని చెప్పారు. డ్రోన్ టెక్నాలజీ అనేది చాలా ఆకర్షణీయమైన, ముఖ్యంగా ఇంజనీరింగ్ విద్యార్థులకు, ఇది వ్యవసాయ రంగం, నిఘా, డెలివరీ సేవలు వంటి వివిధ రంగాలలో చాలా అవకాశాలను తెస్తుందన్నారు. కళాశాల ప్రిన్స్ పాల్ డా. వూటుకూరి శేషారత్నకుమారి మాట్లాడుతూ ఈ వర్క్ షాప్ ద్వారా విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానంలో నూతన విజ్ఞానాన్ని పొందడం, పరిశ్రమలో ఆచరణాత్మకమైన (ప్రాక్టికల్) అనుభవాన్ని కలిగించడం, భవిష్యత్ ప్రొఫెషనల్ (ఫ్యూచర్ ప్రొఫెషనల్) మార్గంలో ముందుకు సాగడానికి ఇది కీలకంగా ఉంటుందని ఈ వర్కుషాపులో తమ టీం ల వారిగా అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మెడల్స్ తో పాటు సర్టిఫికెట్లు కూడా అందజేయడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల ఈసిఈ విభాగాధిపతి డా.పాముల.శేఖర్ బాబు, కళాశాల ట్రిపుల్ ఈ విభాగాధిపతి కోట రామకృష్ణ ప్రసాద్, పి. నాగశేఖర్, వి.బి.గోపాల కృష్ణ, యన్ జి కృష్ణ, జె.కాంతయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఆటో కార్మికులకు ఇచ్చిన రూ. 12వేల హామీని తక్షణమే అమలు చేయాలి



**ప్రజాపక్షం/సత్తుపల్లిః** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆటో కార్మికులకు సంవత్సరానికి రూ.12000 ఇస్తానన్న హామీని తక్షణమే అమలు చేయాలని ఏఐటీయూసీ నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం పట్టణంలోని పాత సెంటర్ సిద్దారం రోడ్డు ఆటో ఓనర్ కమ్ డ్రైవర్ యూనియన్ అధ్యక్షులు చిల్లగుండ్ల కాశిరావు అధ్యక్షతన జరిగిన సర్వసభ సమావేశంలో ఏఐటియుసి ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు నిమ్మటూరి రామకృష్ణ పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 2023 డిసెంబర్ లో ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు మహాలక్ష్మి పథకం ద్వారా ఉచిత బస్ ప్రయాణాన్ని ప్రకటించడంతో ఆటో కార్మికులకు జీవనోపాధి లేకుండా పోయిందన్నారు. ఇప్పటికే తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి అన్న మాట నిలబెట్టుకుని సంవత్సరానికి రూ. 12 వేలను తక్షణమే నిధులు విడుదల చేసి ఆటో కార్మికుల్ని ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఆటో కార్మికులు ఫైనాన్స్ కంపెనీల వద్ద అప్పులు తీసుకొని నెలవారీ కిస్తీలు కట్టలేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, పట్టణాలలో ఆటోల అడ్డాలకి స్థలం కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆటో వర్కర్స్ యూనియన్ సీనియర్ నాయకులు భయ్యా కోటేశ్వరరావు, జక్కంపూడి పుల్లయ్య, క్షత్రియ ప్రసాద్ సింగ్, పరస వెంకన్న, సక్కుర్తి వెంకటేశ్వర్లు, అన్నమయ్య,వెంకటేశ్వరరావు, తడికమల్ల హరిబాబు, శ్రీనివాసరావు పాల్గొన్నారు.